

# మేనరికం

బి.వి.బాలసుబ్రహ్మణ్యం

ప్రమోషన్ కాగితాన్ని చేతపట్టుకుని. సాయంకాలం ఐదుగంటలకల్లా ఆఫీసు నుంచి బయలుదేరాడు రఘునాధ్. తిన్నగా లాడ్జికి చేరుకొని సామాను సర్దుకొన్నాడు. మేనేజరుకి డబ్బులిచ్చి రిక్షాలో స్టేషన్‌కు బయలుదేరాడు. బుక్కింగ్ ఆఫీసు కెళ్ళి టిక్కెట్టు తీసుకొని విజయవాడకెళ్ళే పెట్టెఎక్కి, పక్క పరుచుకొని- తాపీగా సిగరెట్టు వెలిగించి ఆలోచించ సాగాడు.

"తనెంత చెడ్డగా ఆలోచించాడు, ఆఫీసర్ మీద! నిజమే! ఆఫీసరంటే స్ట్రిక్టుగానే వుండాలి. లేకపోతే, ఆఫీసు పని ఎట్లా జరుగుతుంది? గుమస్తాలందరూ ఆఫీసరెవరుండానే బల్ల మీదకాళ్ళుంచి, కబుర్లాడుకోరూ?" అని

అనుకొన్నాడు రఘు. ఆలోచిస్తూనే నిద్రపోయాడు.

సింహ గర్జనలాంటి రైలుకూతకు మేల్కొని, పక్కమీదే లేచి కూర్చొన్నాడు. కిటికీలోంచి బయటకు తొంగి చూసాడు. యింకా తెల్లవారలేదు. ఉదయభానుని లేత కిరణాలు అక్కడక్కడ వెలుగును ప్రసారం చేస్తున్నాయి. లేచి బాత్‌రూంకివెళ్లి ముఖం కడుక్కొని, నీట్‌గా ముస్తాబై బయటికి వచ్చాడు. యింతలోనే ట్రైను విజయవాడలో ఆగింది. పెట్టె, బెడ్డింగు క్రిందకు దింపి, పోర్టరు చేత పట్టించి, స్టేషను బయటికి వచ్చాడు. అప్పటికి టైం ఆరున్నర అయింది. రోడ్డుమీద జనం కొద్దిగానే వున్నారు. రిక్షా వాడిని పిల్చి, దగ్గరలోవున్న మంచి వసతి, సౌకర్యంగల హోటలుకు తీసుకెళ్ళమని చెప్పి రిక్షాలో కూర్చొన్నాడు రఘు.

రిక్షా హోటలు "మనోరమ" ముందాగింది. రిక్షా వాడికి డబ్బు చెల్లించి, మేనేజరు దగ్గరకెళ్ళి సింగల్ రూం కావాలన్నాడు. అడ్వాన్సుడబ్బు తీసుకొని మేనేజరు "మెట్లెక్కి పైకి వెళ్ళండి. కుడివైపున రెండో గది. రూంనంబరు పదకొండు." అని తాళాలిచ్చాడు. రఘు పెట్టె తీసుకోబోతుండగా, మేనేజరు కల్పించుకొని, "మా బోయ్ తీసుకొస్తాడు. మీరు పైకి వెళ్ళండి." అన్నాడు.

మెట్లెక్కి తిన్నగా పదకొండో నంబరు రూంకివెళ్ళి తాళంతీసి ఒక్కమారు గదిని పరిశీలించాడు. చాలా శుభ్రంగా వుందాగది. ఒక మూల


## దీర్ఘరోగంబులకు ఉత్తమ వైద్యవంబు



నపుంసకత్వము, హస్తప్రయోగం, (అంగము సన్నగిల్లి కురచ అగుట, ఇూ) శుక్లనష్టము సంభోగ కాలమందు అసంతృప్తిన్ని ఒక్కడోస్‌తో ఎన్నడును కనివిని ఎరుగనంత వీర్యస్థంభన కలిగి హాయినిచ్చును. స్త్రీనికోరు ప్రతి పురుషుడు వాడతగినది. ఉబ్బసము, (దమ్ము) బోదకాళ్ళు, కుష్టు, బొల్లి, చర్మవ్యాధులు, కడుపునెప్పి, చెవుడు, పోష్టుద్వారా గ్యారంటి వైద్యము చేయబడును.

శ్రీ బాలాజీ వైద్యశాల, డా: పి. కుమారస్వామిదేవర

టి. ఓ. రోడ్, తెనాలి. (ఎ. పి.)

టేబిల్ మీద అందంగా అమర్చిన ఫ్లవర్ వాజు, దాని ప్రక్కనే నిలువుటద్దం, దువ్వెన వున్నాయి. కిటికీదగ్గరగా మంచం వేసుంది. కిటికీ తలుపులు తెరవబోతుండగా హోటలు బోయ్ వచ్చి పెట్టె బెడ్డింగ్ మంచంమీద పెట్టూ "నాపేరు శంకరంసార్! మీకేదైనా అవసరం వస్తే, కేకెయ్యండి మెట్లమీద వుంటాను." అని వెళ్ళిపోయాడు

శంకరం తెచ్చిన పెట్టె బెడ్డింగు టేబిల్ క్రింద వుంచి ప్రక్కనే వున్న కుర్చీలో కూర్చున్నాడు రఘునాధ్. కొంచెంసేపయిన తరువాత పెట్టెలోని టవలు, సబ్బు తీసుకొని, గదితలుపు దగ్గరకెళ్ళి "శంకరం!" అని గట్టిగా పిలిచాడు, వెంటనే శంకరం వచ్చి. "ఏంకావాలిసార్?" అన్నాడు. "నేను స్నానం చేసొచ్చేసరికల్లా నువ్వు ఒకబెర్కిలీ సిగరెట్టు ప్యాకెట్టూ, అగ్గిపెట్టె తీసుకురావాలి" అని రూపాయి యిచ్చి పంపేడు. శంకరం తెచ్చిన సిగరెట్టుపెట్టె, అగ్గిపెట్టె టేబుల్ మీద పెట్టి చిల్లర యివ్వబోయాడు. "నువ్వే వుంచుకోవోయ్. నాకో సహాయం చేయగలవా"? అన్నాడు రఘు. "ఏంటదిసార్!" ఆశ్చర్యంగా అడుగుతూ యివ్వబోయిన చిల్లర జేబులో వేసుకొన్నాడు శంకరం.

"యిక్కడ ... ఆఫీసు ఎక్కడుంది?" ప్రశ్నించాడు రఘు.

"పెద్దబస్టాండు ప్రక్కనే సార్! యిక్కడనుంచి పదిహేను నిమిషాల్లో నడిచిపోవచ్చు" అన్నాడు శంకరం. "సర్లే, నువ్వెళ్ళు" అని వాణ్ణి పంపేశాడు రఘు తరువాత సిగరెట్టుపెట్టె, అగ్గిపెట్టె, జేబులో వేసుకొని, రూంకి తాళంవేసి క్రిందకువెళ్ళి భోంచేసి, శంకరం చెప్పిన గుర్తులతో సరిగ్గా పదిన్నర గంటలకు ఆఫీసు చేరుకొన్నాడు రఘునాధ్

"ఆఫీసర్. నారాయణరావు" అన్న బోర్డువున్నగది ముందు నిలబడి, "రావచ్చాసార్!" అన్నాడు రఘు.

"నిరభ్యంతరంగా." అని సమాధానం వచ్చేసరికి విస్తుబోయి, మెల్లిగా తమాయించుకొని లోనికి అడుగుపెట్టి, నమస్కారంసార్!" అన్నాడు రఘు.

నారాయణరావు అనబడే ఆఫీసర్ తలెత్తి "ఏంకావాలి?" అన్నట్టు చూశాడు మెల్లిగా జేబులోని ప్రమోషన్ ఆర్డరు కాగితాన్ని ఆయన ముందుంచి, "నాకీవూరికి నిన్ననే ప్రమోషన్ మీద బదిలీ చేశారు సార్!" అని తనని గురించి చెప్పాడు రఘు. అంతా విన్నతరువాత, కాలింగ్ బెల్ నొక్కి ప్యూనుతో "యితనిని సూపర్నెంటు దగ్గరకు తీసుకెళ్ళు" అని రఘువైపు తిరిగి "మీరు ఈ రోజునుంచే జాయినవుతారా?" అని అడిగాడు. అవునన్నట్టు తలూపాడు రఘు "సరే అయితే. ప్యూనుతోవెళ్ళి సూపర్నెంటు గారికి యిది చూపండి" అని ప్రమోషన్ కాగితంపై నాలుగు గీతలు బరికి,

సంతకం పెట్టి రఘుకిచ్చాడు. రఘు నమస్కారంచేసి, ప్యూను వెంట వెళ్ళాడు.

రఘును ఆఫీసులోని అందరికీ పరిచయంచేసి సీటు చూపించి, చేయవలసిన పనిగురించి తెల్పి వెళ్ళిపోయాడు సూపర్నెంటు. మొదటిరోజు కావడం మూలాన గోళ్ళుగిల్లుకోవడం తప్ప, చేయవలసిన పనిఏమీ కన్పించలేదు రఘుకి. సాయంకాలం ఐదవడంతో హోటలుకి బయల్దేరాడు".

కాలప్రవాహంలో రోజులు తెలీకుండానే గడిచిపోతున్నాయి. అప్పటికే రఘు రెండుసార్లు జీతం తీసుకొన్నాడు. ఈ మధ్యకాలంలో అతడొక గదిని అద్దెకు తీసుకొన్నాడు. కానీ భోజనం మటుకు హోటలులోనే చేయసాగాడు.

ఒకరోజు మామూలుగా, ఆఫీసరు గదికెళ్ళి అటెండెన్సు రిజిస్టరులో సంతకంచేసి సీటులో కూర్చొని తన పని చూసుకొంటున్నాడు రఘు.

అంతలో ప్యూనువచ్చి. "సూపర్నెంటుగారు మిమ్మల్ని రమ్మంటున్నారు" అని పిల్చాడు. "రిమార్కు ఏదైనా యిస్తాడేమో కర్మ!" అనుకొంటూ సూపర్నెంటు రూంలోకి దారితీసాడు.

"చూడు రఘూ! ఈమె పేరు మిస్ జానకి. ఈరోజే మన ఆఫీసులో టైపిస్టుగా జాయినయింది" అని ప్రక్కనేవున్న ఆవిడవైపు తిరిగి "ఇతని పేరు రఘునాధ్. సరిగ్గా రెండు నెలల క్రితమే ప్రమోషన్‌మీద ఈ ఆఫీసు కొచ్చాడు. మీకు టైపుకు వచ్చే ఫైల్సన్నీ యితని దగ్గరనుంచే!" అని రఘుని పరిచయం చేసాడు సూపర్నెంటు.

జానకి. రఘులు ఒకరినొకరు నమస్కారం చేసుకొన్న తరువాత రఘు నుద్దేశించి. "ఈవిడకు చేయవలసిన పని గురించి నువ్వే తెలియచెయ్యి. నేను అర్జంటుగా ఆఫీసర్ని కల్సుకోవాలి" అని వెళ్ళిపోయాడు సూపర్నెంటు.

తరువాత రఘు సూపర్నెంటు తరపున జానకిని అందరికీ పరిచయం చేసి సీటు దగ్గరకు తీసుకెళ్ళి ఆరోజు తను వ్రాసిన ఫైలు ఆమెకిచ్చి చేయవలసిన పని గురించి చెప్పి, ఏమైనా

**రచయితలకు మనవి**

"జ్యోతి" కి రచనలు పంపేవారు అవి నిరాకరింపబడిన పక్షంలో వాటిని త్రిప్పి పంపగోరితె రచనతోపాటు తగినన్ని స్టాంపులను జతచేసి పంపించాలని మనవి. రచనతోపాటు కాక తరువాత స్టాంపులు పంపవద్దని, అట్టివారికి రచనలు త్రిప్పిపంపడం కష్టసాధ్యమని గుర్తించాలని మా విజ్ఞప్తి.

సహాయం కావలిస్తే అడగమని చెప్పి తనసీట్లోకిపోయి కూర్చొన్నాడు.

జానకి ముందున్న టైపు మిషన్ని కాస్త దగ్గరకు లాక్కొని రఘుయిచ్చిన ఫైలు ఒకసారి చదువుకొంది. తరువాత పేపరు సెట్‌చేసి టైపు కొట్టడం ప్రారంభించింది.

అరగంటకల్లా ఫైలు రఘు దగ్గర కొచ్చింది. ఒకసారి చెక్‌చేసి, సూపర్నెంటుకు పంపించాడు. అలా వెళ్ళిన ఫైలు వెనువెంటనే ఆఫీసరు సంతకంతో తిరిగి వచ్చింది అలా మొదటి రోజునే సూపర్నెంటు, ఆఫీసర్ల మెప్పును పొందింది జానకి.

సాయంకాలము ఐదవగానే అందరూ వెళ్ళిపోతూంటే, "రఘునాథ్ గారూ!" అని ఎవరో పిలిచినట్లయి వెనుతిరిగి చూసాడు రఘు. జానకి తనవైపే వడివడిగా అడుగులేసుకొంటూ వస్తోంది.

"ఏంసార్! అంత తొందరగా వెళ్తున్నారు. యింటి దగ్గర అర్జంటు పనులున్నాయా?" ప్రశ్నించింది. జానకి.

"అబ్బే! ఏం లేదండీ, నాకలా నడవడం అలవాటు" నసిగాడు రఘు.

తన ప్రక్కనే నడుస్తున్న జానకిని అప్పుడే శిఖనఖపర్యంతం చూసాడు రఘు. విశాలమైన నుదురు, నొసట కుంకుమ. తుమ్మెదరేకుల్లా దట్టంగా పెరిగిన కనుబొమలు. సన్నని ముక్కు, భారంగావున్న రొమ్ములు, సన్నని నడుము, నారింజపండురంగు సిల్కు చీర, అదే రంగు జాకెట్‌లో జానకి అప్సరసలా కనిపించింది రఘుకు.

"ఏంటి! ఆలోచిస్తున్నారు?" ప్రశ్నించింది జానకి.

"అబ్బే! ఏంలేదు" అని ప్రసక్తి మార్చే వుద్దేశంతో "మీరెక్కడుంటున్నారు?" అన్నాడు రఘు.

"మా యిల్లు యిక్కడికి చాల దగ్గరేనండి. మా యింటికి రండి మా అమ్మను, అన్నయ్యను పరిచయం చేస్తాను" అంది జానకి.

"క్షమించండి! నాకు యింటి దగ్గర నిజంగానే పనుంది. మరోసారి మీ యింటికి తప్పక వస్తాను" అని తప్పించుకొన్నాడు రఘు.

అలా సాగిన వారి స్నేహం క్రమంగా ప్రేమలోకి దిగింది. జానకీ, రఘుల ప్రేమవ్యవహారాలు ఆఫీసులో కొక్లర్కులు చిలవలు పలువలుగా మాట్లాడుకోవడమే కాక "ఏం బ్రదర్ రొట్టె విరిగి నేతిలోపడ్డట్టుందే! పార్టీ ఎప్పుడు" అని బహిరంగంగానే అడగడం ప్రారంభించారు. అందువల్ల రఘుకి వాళ్ళకెలా జవాబు చెప్పటమో తెలీకపోవడంతో తప్పించుకు తిరగడం శరణ్యమయింది.

ఒకనాడు సాయంకాలము మామూలుగా ఆఫీసునుంచి వెళ్తూ, దారిలో మల్లెపూలదండ కొన్నాడు రఘు. దాన్ని తన జేబురుమాలుతో జాగ్రత్తగా మడిచి ప్యాంటుజేబులో వుంచు

కొని. తిన్నగా పార్కు చేరుకొన్నాడు ఓమూల పచ్చికమీద కూర్చొని ఏదో ఆలోచిస్తూ, అడుగుల చప్పుడయితే వెనక్కు తిరిగి చూసాడు. జానకి ఎవరో కుర్రాడిని వెంటపెట్టుకొని రావడం కన్పించింది. మెల్లిగా అడుగులో అడుగేస్తూ తనవేపే వస్తున్న జానకి, స్వయంవరంలో పూలమాల పట్టుకొని ఒక్కొక్కరిని దాటుకు వస్తున్న రాజకుమారిలా కన్పించింది రఘుకు.

కొద్ది క్షణాలలోనే జానకి. రఘుకు


శ్రీమలాది రామకృష్ణశాస్త్రిగారి

ఆదేశానుసారం తయారైన

కందుకూరి రుద్రకవి—

## జనార్దనాష్టకం

(సిద్ధంగా వుంది)

ఆరేళ్ళ శ్రమతో, యెనిమిదివేల ఖర్చుతో రూపొందిన తెలుగు పుస్తకాల చరిత్రలోనే ఒక స్వర్ణ ప్రకరణం సృష్టించిన అపూర్వ పుస్తక రాజం! శృంగార రసానికి ప్రతీకలనదగు సాహిత్య చిత్ర లేఖనాది కళలకు కర్పూర నీరాజనం!! ముగ్ధ సుభక్తికి మధురమైన తార్కాణం!!!

| | |
|---|---|
| పదకొండు త్రివర్ణ చిత్రాలు | బాపు |
| విపులమైన పీఠిక | ఆరుద్ర |
| ప్రచురణ | వి. ఎ. కె. రంగారావు |
| అయిదు ఛాయా చిత్రాలు | షోలాకుమార్ రాజ్‌మహల్ |

వెల పన్నెండు రూపాయలు. సైజు 12" 7 1/2" కేలికో బైండింగు. పదివర్ణచిత్రాలు ఆర్టు పేపరుపై ముద్రణ. కృష్ణుడంత అందమైన త్రివర్ణ ముఖచిత్రం. పదునాలుగు రూపాయలు ఎమ్. ఓ. ద్వారా దిగువ అడ్రసుకి పంపితే రిజిస్టరు పోస్టుద్వారా తిరుగు టపాలో మీ కందుతుంది. లభ్యమయ్యేచోటు ఒక్కటే.

OOHA ENTERPRISES

1. ycrofts Gardens, madras. 6.

అతి సమీపంగా వచ్చి కూర్చొని కుర్రాడిని కూర్చోమని చెప్పింది. "ఎవరు? మీ అన్న కొడుకా?" ప్రశ్నించాడు రఘు కుర్రాడి నుద్దేశించి. "కాదు! మా పక్కింటి వారబ్బాయి. పేరు బాబు" అంది జానకి.

జానకిని పరిశీలనగా చూసి. "అందమైన నీ ముఖంలో చంద్రునిలోని మచ్చలా ఒక్కలోపం వుంది" అన్నాడు రఘు.

"ఏంటది!" ఆశ్చర్యంగా అడిగింది జానకి.

"అదే! నీ నల్లని కురులలో తెల్లని పూలు లేవు. అందుకే యీ పూలు పెట్టుకో!" అని జేబులోని పూలు తీసి యిచ్చాడు. అలా యిస్తూనే చుట్టుప్రక్కల ఒకసారి చూచి, ఆమె చెక్కిళ్ళపై మృదువుగా ముద్దు పెట్టుకొన్నాడు.

"ఛ! ఏమిటిది! ఎవరన్నా చూస్తే?" భయంగా అంది జానకి.

"ఎవరూ చూడలేదులే! అయినా కాబోయే దంపతులమేగా!" అని ధైర్యం చెపుతూ ఎవరన్నా చూస్తున్నారేమోనని మరోసారి చుట్టూ చూసాడు రఘు. దూరంగా యిసకలో ఆడుకొంటున్న బాబు కన్పించాడు. కొంతసేపు పిచ్చాపాటి మాట్లాడుకొని. చీకటి పడడంతో "ఇక యింటికి పోదాము, రా బాబూ!" అని పిలిచింది బాబుని, తరువాత "వస్తామండి!" అంది రఘుతో.

అలా కల్సుకోడం వారికి రోజూ అలవాటే అయినా, విడలేక విడిపోయారు ప్రేమికులిద్దరూ.

ఆ మరునాడు జానకి ఆఫీసుకు రాలేదు. జబ్బేమయినా చేసిందేమోనని. బాధపడ్డాడు రఘు. ఆ మరునాడేకాదు, ఒకవారం రోజులదాకా జానకి ఆఫీసుకు రాలేదు. తరువాత తెల్సింది జానకి వుద్యోగానికి రాజీనామా చేసిందని రఘుకు 104 డిగ్రీల జ్వరం వచినట్లు ఫీలయ్యాడు ఆ వార్తవిని. అదీగాక వారం రోజులనుంచి జానకి పార్కుకు కూడా రాకపోవడంతో అతనికి పిచ్చెత్తినట్లయింది. అయినా రోజూ ఆఫీసునుంచి తిన్నగా పార్కుకెళ్ళి జానకికోసం పడిగాపులు గాయడంమటుకుమానలేదు రఘు.


ఒకరోజు సాయంకాలము మామూలుగా పార్కులో కూర్చొని "జానకి ఎందుకు రాజీనామా చేసింది? తనతో ఒక్కమాటైనా రాజీనామా చేస్తున్నట్లు ఎందుకు చెప్పలేదు? అని ఆలోచిస్తూ చీకటి పడటంతో యింటికి వెళ్ళడానికి లేచి నాలుగుగడుగులు వేశాడో లేదో కాలికి ఏదో తగిలింది. రాయి ఏమోనని క్రిందకు వంగి చూసాడు. పచ్చని పచ్చిగడ్డిలో నల్లటి పర్సు, లైటు కాంతిలో మెరుస్తూ కన్పించింది. దానిని తీసుకొని విప్పి చూసాడు. కుడివైపున చిన్న ఫోటో. ఎడమవైపు అద్రసూపున్నాయి. జిప్ తెరచి చూచాడు, లోపల నోట్లకట్ట కన్పిం

ఈ వేళ చేయకలిగినపని
రేపువరకు పొడిగించుట
భావ్యమా ?



# సమయంలో ఒక కుట్టు

రేపు చేయుదమనుకొన్న పనిని మరచుటకు అవకాశములు ఎక్కువ. తరచు, మరచిపోవుట చాలా నష్టము కలిగించును. ఉదాహరణకు, మీ హక్కులు (claims) చెల్లించుటకు చాలాకాలము పట్టవచ్చును. ప్రతి సంవత్సరము అనేకమంది హక్కులు సకాలములో చెల్లించుటకు యీ క్రింది యిబ్బందులవలన వీలు కలుగుటలేదు. వయస్సుకు విదర్శనము • చిరునామా (address)లో మార్పు • మీ తర్వాత డబ్బు అందచేయు వారిపేరు • అందుచేత, తగిన జాగ్రత్తలు తీసుకొనండి. మీ జీవిత భీమా పట్టాను తరచు సరిచూడండి. ఇప్పుడే సరిచూడండి. సరిచూడండి. ప్రతినెల మీ ప్రీమియము సరియయిన ఆఫీసులో కట్టుట మరవకండి.




జీవిత భీమాను
మించినది మరియేదియులేదు

చింది. బయటకు తీసి లైటు వెలుగులో చూచాడు. అన్నీ పదిరూపాయిల నోట్లే. "ఎవరో దురదృష్టవంతుడు" అనుకొని, అడ్రసు మరోసారి చదువుకొన్నాడు రఘు. నేరుగా ఆ అడ్రసున్న యింటికెళ్ళి పర్సు యిచ్చేద్దామని బయలుదేరాడు రఘు.

తిరిగి, తిరిగి, ఆఖరికి ఎలాగయితేనేం యిల్లు కనుక్కున్నాడు. యింటి ముందు నిలబడి జేబులోంచి పర్సుతీసి ఒకసారి అడ్రసు చూచి ఆ యిల్లే అన్న నిర్ధారణ చేసుకొన్న తరువాత మెల్లిగా గేటు తలుపు తీసాడు.

ఏవో అరుపులు, కేకలు వినబడడంతో గేటుతలుపును పట్టుకొని అలాగే వింటూ నిల్చున్నాడు రఘు.

"ఎలా పోయిందిరా డబ్బు? నెత్తికి పాతికేళ్ళు వచ్చాయి! సిగ్గు లేకుండా చెప్తున్నాడు డబ్బుపోయిందని! చేతిలో డబ్బున్నప్పుడు, తిన్నగా యింటికి రాకుండా షికార్లు కొట్టే అవసరం ఏమొచ్చిందీ అంట!" గావుకేకలు పెట్తోంది ఓ స్త్రీ కంఠం.

"అది కాదే అమ్మా! డబ్బు తీసుకొని యింటికి వస్తుంటే పార్కు దగ్గర నా స్నేహితుడు కన్పించాడు. రెండంటే రెండు నిమిషాలు వాడితో మాట్లాడి గబగబా యింటికి వచ్చాను. గుమ్మం ఎక్కుతూ జేబులో చెయ్యి వేసి చూద్దును గదా, పర్సులేదు! వెంటనే పార్కుకెళ్ళి అంతా వెతికానే. యింటికి వచ్చేప్పుడు రోడ్డంతా వెతుకుతూనే వచ్చాను" అని యింకా ఏమో చెప్పబోతున్న ఆ యువకుణ్ణి "చాల్లే! చేసిన నిర్వాకం చాలుగాని లోపలికి పద!" కసిరింది తల్లి.

మెల్లగా తలుపు తోసుకొని లోపలికి ప్రవేశించాడు రఘు. "సత్యమూర్తి గారు!" అని పిలిచాడు. లోపలికెళ్ళబోతున్న నడి వయస్సు మహిళా వితచకచకా వచ్చి, "ఏం నాయనా! ఎవరు కావాలి! సత్యమూర్తా? ఎందుకు? షికార్లు కొట్టడానికా, సినిమా కెళ్ళడానికా?" వురిమిచూస్తూ ప్రశ్నించింది.

"అది కాదండి! నేను పార్కునుంచి యింటికెళ్తుంటే యీ పర్సు దొరికింది. అడ్రసు చూచి తీసుకొచ్చాను. మీ అబ్బాయిదేమోనని" అంటూ జేబులోని పర్సుతీసి చూపించాడు రఘు.

ఆ పర్సు చూస్తూనే ఆవిడ "ఒరేయ్ సత్యం!" అని గావుకేక పెట్టింది. వెంటనే యింట్లోంచి బయటకు వచ్చాడు సత్యం. పోయిన పర్సుకోసం అతను పడుతున్న బాధ ముఖంలో బాగా ప్రస్ఫుటమవుతోంది.

"నమస్కారమండీ!" అంటూ

చేతులు జోడించాడు రఘు. ప్రతి నమస్కారం చేస్తూ పర్సు తీసుకున్నాడు సత్యం. పర్సును ఎగాదిగా చూసాడు. సందేహంలేదు. అది తన పర్సే. ఒక్కసారిగా అతని కళ్ళలో వేయి దీపాలకాంతి ఠక్కున మెరిసినట్లయింది. జిప్ తెరిచి చూసాడు. డబ్బు భద్రంగా వుంది.

"అమ్మా! యిది నా పర్సే. యీయనే మహానుభావుడు, దొరికిన పర్సు నిజాయితీగా ఇంటికి తీసుకొచ్చి యిచ్చాడు" అంటూ యింకా ఏదో చెప్పుకుపోసాగాడు. అంతలో, "పర్సు దొరికిందా? అన్నయ్యా!" అంటూ బయటికొచ్చిందో అమ్మాయి.

తలెత్తి చూసాడు రఘు. క్షణకాలం నిశ్చేష్టుడై, తరువాత తేరుకొని, "యీ అమ్మాయి పేరు జానకి కదండీ! ఈవిడ నాక్రింద టైపిస్టుగా పనిచేస్తుండేది" అన్నాడు.

వెంటనే ఆ ముసలావిడ దూసుకొని రఘు, సత్యమూర్తులమధ్య నిలబడి "అయితే ప్రేమిస్తున్నానని, పెళ్ళి చేసుకొంటానని బోడి ప్రమాణాలు చేసింది చాలక, మల్లెపూలదండ కొనిచ్చిన మహానుభావుడవు నువ్వేనా?" అంటు ప్రశ్నించింది.

"అవునండీ! నేనే! అప్పుడే కాదండీ యిప్పుడుకూడా చెప్తున్నాను. ఆ అమ్మాయిని ప్రేమించాను. పెళ్ళి చేసుకొంటాను." ఆవేశంగా అన్నాడు రఘు.

"అమ్మా! యిక్కడ అరుపులు రాద్ధాంతాలు దేనికి? లోపలికి పోయి నెమ్మదిగా మాట్లాడుకుందాం" అని తల్లితో అని, "లోపలికి రండి" అని యింట్లోకి పోయాడు సత్యమూర్తి. అతని వెనకే జానకి, వాళ్ళ అమ్మ. అందరి తరువాత రఘు యింట్లోకి నడిచాడు.

తరువాత తర్జనభర్జనలు జరిగాయి. ఆ విషయం గురించి చివరకు తేలిందేమంటే, తన చెల్లెలు ఎవరితోనో తిరుగుతున్నదన్న అనుమానంవచ్చి, తనే వుద్యోగం మానేయమన్నానని సత్యమూర్తి ఒప్పుకొన్నాడు. ఏనాడో చనిపోయిన తన అన్నకొడుకే రఘునాథ్ అని తెల్సుకొంది జానకి తల్లి."

మనసులతోబాటు, బంధుత్వాలు కూడా కలిసాయి. ఆ తరువాత ఓ శుభముహూర్తాన జానకి రఘుల వివాహం ఘనంగా జరిగింది.

అప్పటినుంచీ రోజూ తనకోసం పార్కులో పడిగాపులుగాచేరఘుకోసం రోజూ సాయంకాలం ఎప్పుడవుతుందా అని ఎదురుచూడ సాగింది జానకి.

□●□